**PRESS MONITOR**

Publication : Mana Telangana
Edition : Hyderabad
Date : February 22, 2017

# మార్కెట్లోకి హెచ్ఎస్ఐఎల్ ఎయిర్‌కూలర్లు

**మన తెలంగాణ**/హైదరాబాద్ : శానిటరీవేర్ మార్కెట్‌లో అగ్రగామి హిం
ద్‌వేర్ బ్రాండ్ ప్రమోటర్ హెచ్ఎస్ఐఎల్ హింద్‌వేర్ స్నోక్రెస్ట్ ఎయిర్
కూలర్ల శ్రేణిని ఆవిష్కరించింది. నగరంలో మంగళవారం జరిగిన కార్య
క్రమంలో హెచ్ఎస్ఐఎల్ విసిఎండి సందీప్ సోమాని వీటిని ఆవిష్కరిం
చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డెసర్ట్ పర్సనల్, విండో
విభాగాల్లో 14 మోడల్స్‌లో 18 లీటర్ల నుంచి 100 లీటర్ల శ్రేణిలో ఎయి
ర్‌కూలర్లు లభిస్తాయన్నారు. మార్చుకోతగిన కలర్ ప్యానెల్స్ ఎంపిక చేసి
న మోడల్స్‌లో ప్రీమియం పర్పుల్, బ్లాక్‌రెడ్, ఐసీగ్రే రంగుల్లో లభిస్తా
యని ఆయన తెలిపారు. ఈ ట్రెండీ కూలర్స్ శ్రేణి రూ.8,990 నుండి
రూ.17,990 వరకు వివిధ ధరల్లో లభిస్తాయన్నారు. వంటసామాగ్రిని
అందించడంలో దేశంలోనే అగ్రగామిగా ఉన్నామని, ఎయిర్‌కూలర్ల విభా
గంలో కూడా అగ్రగామి కావడానికి ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు.
ఎయిర్‌కూలర్ల రంగంలో ప్రతి సంవత్సరం 16 శాతం వృద్ధి ఉందన్నారు.
సర్వీస్ సెంటర్లను విస్తృతంగా కలిగి ఉన్నామన్నారు.

